# దేవుని ముగింపు

సాయంత్రం నాలుగున్నర. పనులు కట్టేసి మెకానిక్కులు, క్లీనర్లు ఎంతవేగం ఇంటికి పారిపోదామా అని ఆతృత పడు తున్నారు. అల్లరి పెడుతున్న కొన్ని ఇంజన్ల మీద మెకానిక్కులు టైమయిపోతోందని గాబరాగా పనిచేస్తున్నారు. చిన్న షంటింగ్ రైల్వే డీజిలింజన్లని మెయిన్‌టెయిన్ చేసే చిన్న లోకోషెడ్ అది. ల్యూబ్రికేటింగ్ ప్రెజర్ డెవెలప్ అవడంలేదని నేనూ అవస్థ పడుతూనే వున్నాను నా ఇంజనుతో. ఎదురుగా విండో గ్లాస్‌లోంచి పక్క లైను పక్కచూసి గతుక్కుమన్నాను.

నా చూపులు ఎంత మెరుపులా ప్రసారమయ్యాయో అన్ని క్షణాల్లోనే ఎవరిమీంచో ఇంజను పోవడం కళ్ళారా చూసేను. నా ఇంజన్ని షట్ డౌన్ చేసాను. వెంటనే అటు పరిగెడదామని ఫుట్‌బోర్డుమీద కొచ్చేను. ఏక్సిడెంట్ అయిన ఇంజనికీ నా ఇంజనికీ అట్టే దూరంలేదు. ఫైనల్ టెస్టింగ్ కోసం నేను ఇంజన్ని టెస్టుచేస్తున్న సమయంలో పక్క లైన్లో జరిగిందీ ఘోరం. భూమిమీదకు గెంతేనో లేదో ఆ ఇంజను షంటరు (డ్రైవరు) రాములు నా దగ్గరికి పరిగెత్తు కొచ్చేడు ఏక్సిడెంటయిన ఇంజన్ని వదిలేసి.

నాకూ రాములికీ తప్ప ఏక్సిడెంటయినట్టు మరో పిట్టకూడా తెలీదు.

"సార్ .మీ ఋణం జన్మజన్మలకీ " ఏదో అనబోతున్నాడు. రాములు నోటంట మాట రావడంలేదు.

"ఇప్పుడెలా? బ్రతికి వున్నాడో లేదో చూడాలి పద."

"సార్. మనిషి మధ్యగా చక్రాలు దొర్లుకు పోయేయి. ముక్కలుగా శవం పడుంది. ఎవరికీ తెలీదు. మీమట్టుకు చూడనట్లు వూరుకోండి. తక్కినది నా అదృష్టంమీద ఆధారపడి వుంటుంది."

ఆయాసపోతున్నాడు రాములు.

చచ్చినవాడు ఎలానూ చచ్చేడు. బ్రతికున్న మనిషిని ఇక్కడివాళ్లు చంపేయకుండా చూడాలి. షెడ్ మధ్యస్థంగా ఈ ఏక్సిడెంట్ ఎవరు చూసినా రాముల్ని చంపేయక మానరు.

"ఇంతకీ ఎవరది?"

"బనారసి"

ఉత్తర ప్రదేశ్‌నుంచి ఇంతదూరం కడుపు

గుడిమెట్ల గోపాలకృష్ణ

పట్టుకు వచ్చిన అమాయకుడు బనారసి మరి లేడా? ఏ పని చెప్పినా తలూపి అక్షణం చేసేసే ప్యూన్ బనారసి మరి లేడంటే నమ్మ బుద్ధి కావడంలేదు.

అసలు రాములు షెడ్‌లో స్పీడ్‌గా డ్రయివ్ చేస్తాడని ఎన్నోసార్లు స్టాప్ రిపోర్ట్సువున్నాయి. అయినా రాముల్ని ఈ క్షణంలో చూస్తుంటే జాలేస్తోంది.

"ఏమీ ఎరగనట్టు షంటర్స్ రూమ్‌లో వెళ్ళి కూర్చో." అన్నాను.

ప్రాణాలు బిగపట్టుకు షంటర్స్ రూమ్‌కి పోయేడు రాములు.

చార్జిమేన్‌గా ఫైనల్ టెస్టింగ్ నా ఇంజన్ని నేను చేస్తున్నాను. అయితే యిప్పుడు ఆక్సిడెంటయిన లైన్‌లోంచే నేను నా ఇంజన్ని ప్లేస్‌మెంట్ చెయ్యాలి షెడ్డులో. ఇదిచాలా రిస్కు. ఒకటి ఏక్సిడెంటయిన ఇంజన్ని నా ఇంజన్‌తో కపులప్ చేసినపుడు బాక్స్ సి.బి.సి. అనే టెపికల్ టైప్ కప్లింగ్‌వల్ల పెద్దసౌండ్ క్రియేట్ కావచ్చు. రెండు: ఆ ఏక్సిడెంట్ నేనే చేసినట్లుగా నేరం నామీదకు రావచ్చు. ఇది చాలా రిస్కని తెల్సినా మరో పదినిమిషాలెలాగయినా శవాన్ని ఎవరికంటా పడకుండాగానీ వుంచితే అంతా రేపటికి గప్‌చిప్. టోకన్ క్లర్కు బహుశా బనారసి చార్జిమేన్ దగ్గర పర్మిషన్ తీసుకుపోయుంటాడని అనుకుంటాడు లాష్టన. శవాన్ని రాత్రి మాయం చేసెయ్యొచ్చు. తర్వాత ఏదోకథ పుట్టించచ్చు.

ధైర్యంతో బండిని శవంమీంచి లాగించేసాను. రూట్ సెట్టింగ్ చేసేపద్ధతి ఎవరూచూసే ఆస్కారంలేదు. అందరూ టోకిన్ల గొడవలో వున్నారు. అదీకాక యిది పూర్తిగా షెడ్‌కి ఇంటీరియర్. షంటింగ్ రూమ్‌లోంచి రాములు కేకలు పెట్టుకుంటూ పైకి వచ్చేశాడు.

"రన్నోవరు. చార్జిమేన్ టెస్టుచేస్తున్న ఇంజనుకింద బనారసి పడిపోయాడు"

ఇదీ రాములు అరుపు.

జనం పొలోమని నావక్క పరుగు. నా కాళ్ళు గజగజ.

నా అమాయకత్వాన్ని, నా మంచితనాన్ని రాములు పులిపంజాదెబ్బ కొట్టేడు. చేతులు



నామీద పడ్డాయి. గాయాలు ఒంటికి. ఎన్నో అంటున్నారు. రక్తం .

కర్రతో ఎవరో తలమీద కొట్టేరు

ఇంతలో 'చీటీ' అనుకుంటూ ఎవరో పరుగెత్తుకు వచ్చేరు.

'నా చావుకు ఎవరూ కారణం కాదు'— బనారసి. ఇదీ చీటీ.

*　　*　　*

రాత్రి పన్నెండు. తలుపు యెవరో కొడుతున్న చప్పుడు. దెబ్బకి ఫష్టెయిడ్ చేసింది శ్రీమతి. ఆమె ఒహాటే గోల.

"ఎవరోతలుపుతీయ్యి"అన్నాను సత్యవతితో.

సత్యవతి నన్ను మనసారా ప్రేమించే ఇల్లాలు.

రాములు ..

'ఛీ నీ ముఖం నాకు చూపక!'

'నేను దుర్మార్గుణ్ణి సార్. కానీ ఆ చీటీ పడేసింది నేనే.'

రాముల్ని ఈక్షణంలో యెలా అర్థం చేసుకోను? అయితే నేరం నామీద మోపేందుకు ఎందుకు ప్రయత్నించినట్టు? అవకాశం ఆలోచనలు . స్వార్థం మనిషి మనసేవుంది రాములికూ్కడా. రాములులో వున్నది విశ్వాస ఘాతుకత్వంకాదు. పరిస్థితుల ప్రభావంలోవున్న ఆవేశం అంతే

"పోన్లే జరిగిందేదో జరిగింది. ఇక ఎవ్వరికీ ఏమీ చెప్పకుండా జాగ్రత్తగా మసలుకో. శవాన్ని రేపు పోస్టుమార్టమ్ చెయ్యొచ్చు. అన్నిదగ్గరుండి గబగబా జరిపించేసేయ్. అందరూ ఆత్మహత్య అని నమ్మేశారుకాబట్టి మరింకేం భయంలేదు."

"వెళ్ళొస్తాను సార్."

*　　*　　*

మర్నాడు మధ్యాహ్నం ఒంటిగంట.

శవం జేబులో మరోకాయితం.

'ఆత్మహత్య చేసుకుంటున్నందుకు విచారిస్తున్నాను. పరిస్థితుల ప్రాబల్యంవల్ల యిలా చేస్తున్నాను. ఎవరూ నా చావుకు బాధ్యులు కారు' బనారసి.

బనారసి నిజ సంతకం అది.

నేనదిచూసేక పెద్దగా ఆశ్చర్యపోలేదు. ఎందుకంటే అది జరిగిపోయిన అఘాయిత్యానికి భగవంతుడిచ్చిన సరయిన ముగింపు బహుశా. (కల్పితం) □


అమృతాంజన్
లిమిటెడ్‌వారి
విశిష్టమైన
ఆముదము

శుద్ధిచేసినది
వాసనలేనిది

అమృతాంజన్ ఆముదము

